

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

October - December, 2020 | *For private circulation only* | Volume - 1 | Issue - 8


## నిరుపేదల జీవితాలలో ఆశాకిరణం 'కలెక్టర్ ఇంతియాజ్'



విజయవాడలోని 86 ఎస్టీ నిరుపేద కుటుంబాల పక్కా ఇళ్ళ నిర్మాణం కోసం 'JNNURM' స్కీమ్‌లో లబ్ధిదారుల వాటాగా చెల్లించవలసిన రూ.56,76,000/- ను 'ట్రైకార్' నిధుల నుండి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెక్కు ద్వారా అందజేస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ **మహ్మద్ ఇంతియాజ్** ఐ.ఎ.ఎస్., శాసనసభ్యులు శ్రీ **మల్లాది విష్ణు**

### భీమన్నవారి పేట :

ఇది విజయవాడ నగరంలో పాల ఫ్యాక్టరీ సమీపాన ఉన్న భీమన్నవారి పేట. నగరంలో ఎటువంటి ఆదరణకు నోచుకోక జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ఎంతోమంది యానాదులు, చేపలు పట్టేవారు, వేస్ట్ పిక్కర్లు, స్కావెంజర్లు, భిక్షాటన చేస్తూ జీవిస్తున్న వారికి ఆశ్రయ స్థానంగా మారింది భీమన్నవారి పేటలోని కొండ ప్రాంతం.

నగరంలో రోడ్ల మీద, ఫుట్‌పాత్‌లు, ఖాళీ ప్రదేశాలలో నివసిస్తున్న వీరంతా రోడ్ల ఆధునీకరణ మరియు ఇతర కారణాల వలన భీమన్న వారి పేటలోని కొండ పైన తమ నివాసాల్ని మార్చుకోవలసి వచ్చింది. దాదాపుగా 60 కుటుంబాల వారు ఈ కొండమీద చిన్నచిన్న తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేసుకొని కనీస అవసరాలైన త్రాగునీరు, అందుబాటులో లేకున్నా చేసేదేమీ లేని పరిస్థితుల్లో నిరక్షరాస్యులైన వీరంతా అనాథలుగా దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరి బ్రతుక్కు భద్రత లేదు. పిల్లల భవిష్యత్తుకు భరోసా లేదు. ఈదురు గాలులు, వర్షాలు వస్తే గుడిసెలు పూర్తిగా ధ్వంసం అయ్యే పరిస్థితి అయినా అలాగే బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు. ఏ చిన్న ఆపద వచ్చినా వందలాది మెట్లు దిగి రావలసిందే.

### కృష్ణా వారధి :

విజయవాడ కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజ్‌కి అనుసంధానంగా నిర్మించబడింది కృష్ణా వారధి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో పొడవైన వంతెన కృష్ణా వారధి. ఇదే వారధి ఇప్పుడు ఎంతోమంది

- **కలెక్టర్ చొరవతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం**
- **118 నిరుపేద కుటుంబాల లబ్ధిదారుల వాటా సబ్‌ప్లాన్ నిధుల నుండి చెల్లింపు**
- **సాకారం కానున్న సంచార జాతుల సొంతింటి కల**
- **3 సం॥ల డి.బి.ఆర్.సి. అలుపెరుగని కృషి ఫలించిన వేళ**



అభాగ్యులకు నివాస ప్రాంతమైంది. నగరంలో చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లు ఎంతో మంది ఉండటానికి సరైన చోటుకూడా లేని  సమయంలో గత్యంతరం లేక కృష్ణా వారధి దగ్గర గల మెట్ల మీద మరియు వారధి క్రింద పాత బట్టలు, చిరిగి పోయిన ఫ్లెక్స్ బ్యానర్లు ఇతర వస్తువులతో తాత్కాలికంగా గుడారాలను ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వీరికి చదువు లేదు. సరైన ఉపాధి లేదు. ప్రభుత్వ సహాయం పొందేందుకు కనీస అర్హతలైన ఆధార్, రేషన్ వంటి గుర్తింపు కార్డులు కూడా లేవు. తినడానికి మంచి తిండి ఉండదు. సరైన నివాసం లేదు. కనీస అవసరాల ఆలోచనే మర్చిపోయిన వీరంతా పని సమయమే కాక కుటుంబ సమయం కూడా చెత్త లోనే బ్రతికేస్తున్నారు.

### ఆర్.ఆర్. పేట :

విజయవాడ నగరంలో చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో రాజరాజేశ్వరీ పేట ఒకటి. దాదాపుగా 88 యానాది కుటుంబాల వారు చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా చదువు లేనివారు, ప్రభుత్వ గుర్తింపు కార్డుల పట్ల అవగాహన లేనివారు.

ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో ఎంతో మంది అత్యంత నిరుపేదలు దుర్భర జీవన పరిస్థితుల్లో కాలం వెళ్ళదీస్తున్నారు. నిరక్షరాస్యత, అవగాహన లేమి, ప్రభుత్వ అధికారులు సైతం వీరి పరిస్థితిని గమనించకపోవడంతో తరాలు గడిచినా వీరి జీవనస్థితిలో మార్పు కనిపించడం లేదు. వీరి పరిస్థితిని గమనించి వీరి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి నడుం బిగించింది డి.బి.ఆర్.సి.

డి.బి.ఆర్.సి. కృషి, కృష్ణా జిల్లా ప్రభుత్వ అధికారుల సహకారం నిరుపేదలైన యానాదుల జీవితాల్లో మార్పుకు నాంది పలికాయి. సంస్థ ప్రతినిధులు చేసిన నిరంతర అడ్వకసీ వల్ల విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రంలోనే మొట్టమొదటి గ్రీవెన్స్ రిడ్రెసల్ ప్రోగ్రాంని నిర్వహించి నగరంలోని ఎలుకలు పట్టేవారు, చేపలు పట్టుకునేవారు, వేస్ట్ పిక్కర్లు మొ॥ వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు కుల ధృవీకరణ పత్రాలను అక్కడికక్కడే అందించింది. అంతేకాక 2017 లో డి.బి.ఆర్.సి. ఇచ్చిన సర్వే నివేదిక ఆధారంగా నగరంలోని నిరుపేద ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం పక్కా ఇళ్ళు మంజూరు చేసింది. తరువాత ఎన్నికలు రావడం తదితర కారణాల వలన వీరికి ఇళ్ళ పంపిణీ కార్యక్రమము నిలిచి పోయింది. అయినప్పటికీ డి.బి.ఆర్.సి. వెనుకడుగు వేయకుండా అనేకసార్లు ఈ నిరుపేదల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువెళ్తూనే ఉంది. ఫలితంగా రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పక్కా ఇళ్ళ ఫైలుకు జిల్లా కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ గారి చొరవతో మరల రీ సర్వేకు ఉత్తర్వులో కదలికవచ్చింది. ఈ ఉత్తర్వుల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మరియు స్థానిక తహశీల్దార్లతో కూడిన అధికార్ల యంత్రాంగం క్షేత్రస్థాయికి వెళ్ళి వాస్తవాలను పరిశీలించి తమ నివేదికను కలెక్టరుకు అందించారు. ప్రభుత్వ సర్వే నివేదిక, డి.బి.ఆర్.సి.చే ఇవ్వబడిన సర్వే నివేదికను నిర్ధారించడంతో 24 నవంబర్, 2020న కృష్ణా జిల్లా కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ గారు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు, అధికారుల సమక్షంలో 86 ఎస్టీ నిరుపేద కుటుంబాల వారికి పక్కా ఇళ్ళ నిర్మాణం కోసం లబ్దిదారుల వాటాను కూడా ప్రభుత్వమే అందిస్తున్నట్లు తెలియజేసి రూ. 56,00,000/-ల చెక్కును విజయవాడ నగర కమిషనర్ ప్రసన్న వెంకటేష్‌కు అందించారు.

రెండవ విడతలో మరో 32 మంది నిరుపేద కుటుంబాల వారి కోసం రూ.21,12,000/- లను లబ్దిదారుల వాటాగా ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుండి ప్రభుత్వం తరపున అందించడం జరిగింది. ప్రస్తుతం 118 నిరుపేద కుటుంబాల వారికోసం పక్కా ఇళ్ళ నిర్మాణం జరుగుతోంది.

అనాథలుగా జీవిస్తున్న వీరికి అండగా నిలబడి సామాన్యునికి అందని ద్రాక్షగా మిగిలిపోయే సొంత ఇంటి కల సాకారం కావడానికి కలెక్టర్ ఇంతియాజ్ గారు చూపిన ప్రత్యేక చొరవకు డి.బి.ఆర్.సి. అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తోంది. *




# ఎస్సీ, ఎస్టీ రైతుల తోటబడి క్షేత్ర సందర్శన

ప్రకాశం జిల్లా

ప్రకాశం జిల్లాలోని అద్దంకి, దర్శి, దొనకొండ, కొరిశపాడు, ముండ్లమూరు, తాళ్ళూరు, కురిచేడు మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ రైతులు, కౌలు రైతులను ఆర్థిక స్వావలంబన వైపు ప్రోత్సహించేందుకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతి మరియు బిందు సేద్యంతో ప్రకాశం జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిన కొరిశపాడు మండలం పిచ్చికల గుడిపాడు గ్రామానికి క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్ళడం జరిగింది.

ఈ గ్రామంలోని రైతులు అనుసరిస్తున్న అధిక దిగుబడి వ్యవసాయ పద్ధతులు మరియు ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అందిస్తున్న సహకారాలను గూర్చి తెలుసుకున్నారు. అంతేకాక తాము కూడా సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేసి తమ పొలాల్లో నాణ్యమైన మరియు అధిక పంట దిగుబడి వచ్చే పద్ధతుల్ని పాటించి విజయం సాధిస్తామని నమ్మకం కలిగిందని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, పాల్గొన్న రైతులు, కౌలుదార్లకు సేంద్రీయ వ్యవసాయం మిగిలిన వ్యవసాయ పద్ధతుల్లోకెల్లా ఉత్తమమైనదని,



కూరగాయల పంటలో తన అనుభవాలను వివరిస్తున్న రైతు **మాదాసు లక్ష్మయ్య**

సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా నాణ్యమైన మరియు అధిక దిగుబడి పంటలను పండించవచ్చని అన్నారు. రైతులు సిద్ధంగా ఉన్నట్లయితే ఉద్యానవన శాఖ నుండి కూరగాయలు పండించేందుకు పందిరి కూరగాయలైన బీర, దొండ, కాకరకాయ, సొరకాయ, చిక్కుడు, గోరుచిక్కుడు మొదలైన మొక్కలను సైతం ఉద్యానవన శాఖ అందిస్తుందని, అంతేకాక సరైన నీటి వసతి లేని రైతులకు మైక్రో ఇరిగేషన్ పద్ధతిన బిందు సేద్యం చేసుకునేందుకు వీలుకల్పిస్తూ అందుకు అవసరమయ్యే ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. రైతులందరూ ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ సేంద్రీయ మరియు ఇతర నూతన వ్యవసాయ పద్ధతులవైపు అసక్తిచూపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎఫ్.పి.ఒ.ల ఏర్పాటుకు యాంత్రీకరణ వ్యవసాయ పద్ధతులకు సైతం ఉద్యానవన శాఖ సహకరిస్తుందని తెలియజేశారు.

ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. టెక్నికల్ అసిస్టెంట్ రోసిరెడ్డి మాట్లాడుతూ ఔత్సాహికులకు మరియు అవసరతలో ఉన్న రైతులకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. తరపున జామ, నిమ్మ, బొప్పాయి, మామిడి, తైవాన్ జామ, ఉసిరి వంటి మొక్కలను ఉచితంగా అందిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎ.పి.యం.ఐ.పి. ప్రతినిధి బేగం, వి.హెచ్.ఎ. మేరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో 100కు పైగా రైతులు మైక్రో ఇరిగేషన్ పథకం క్రింద డ్రిప్ ఇరిగేషన్ ద్వారా బిందు సేద్యం చేస్తున్నారు. ఏడాది పొడవునా రోజుకు 30 టన్నుల తాజా కూరగాయలు (తీగజాతి, నేల రకం) దిగుబడి చేస్తున్నారు. *



# వేస్ట్ పిక్కర్లకు తోపుడు బండ్లు, మూడు చక్రాల బండ్లు పంపిణీ చేస్తున్న శాసనసభ్యులు మద్దాలి గిరిధర్

**గుంటూరు**

**నగరంలో చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లకు వారు చెత్త ఏరుకుని మోసుకువెళ్ళే క్రమంలో వారి పనిని సులభతరం చేసేందుకు మూడు చక్రాల రిక్షా మరియు ప్రత్యామ్నాయ జీవనోపాధుల వైపు ప్రోత్సహించేందుకు నాలుగు చక్రాల తోపుడు బండ్లను డి.బి.ఆర్.సి. పంపిణీ చేసింది.**

**వేస్ట్ పిక్కర్ల జీవనోపాధులను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సేవలు అభినందనీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సభ్యులు మద్దాలి గిరిధర్ అభివర్ణించారు.**

గుంటూరు అమరావతి రోడ్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్‌పిక్కర్లకు మూడు చక్రాల రిక్షాలు, తోపుడు బండ్ల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 25 బండ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలను వారు పొందే విధంగా డి.బి.ఆర్.సి. కృషి చేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలు పొందడంలో వేస్ట్ పిక్కర్లకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



డి.బి.ఆర్.సి. ఉచితంగా పంపిణీ చేసిన రిక్షాలు, తోపుడు బండ్లతో చిరు వ్యాపారాలు ప్రారంభించిన వేస్ట్ పిక్కర్లు









కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రోడ్ల మీద దొరికే చెత్తనే ఆదాయంగా మార్చుకుని జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లకు ప్రస్తుతం చెత్త కూడా దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అందుకే వారు ప్రత్యామ్నాయ వృత్తులలోకి వెళ్ళేందుకు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో వై.ఎస్సార్.సీపీ 43 వ డివిజన్ ప్రెసిడెంట్ బోడపాటి కిషోర్, 55వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పాపతోటి అంబేద్కర్, కార్యంశెట్టి సులోచనరావు, మాదాస్ కిరణ్, గౌస్ పీరా, డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.రమణమూర్తి, జె. మంజుల, వి. రవితేజ, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం డి.బి.ఆర్.సి. కార్యాలయాన్ని సందర్శించిన శాసన సభ్యులు మద్దాలి గిరిధర్ బాబాసాహెబ్ డా॥ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. *




# బాలలకు నూతన దుస్తుల పంపిణీ

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తెనాలి యడ్లలింగయ్య కాలనీలోని వేస్ట్‌పిక్కర్స్ కుటుంబాలకు చెందిన పిల్లలకు డిసెంబర్ 23న నూతన వస్త్రాలను ఉచితముగా పంపిణీ చేశారు.**

అమరావతి గ్రామానికి చెందిన శ్రీలక్ష్మీగణపతి గార్మెంట్స్ అధినేత గణపతి సహకారంతో 4 సం॥ల నుండి 14 సం॥ల లోపు బాలబాలికలకు 30 మందికి బట్టలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంఘం అధ్యక్షులు అక్కిదాసు కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. సంక్షేమ పథకాలు పొందడానికి అర్హులైన వేస్ట్ పిక్కర్లకు అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేనందున పథకాలు అర్హులకు చేరడం లేదని, డి.బి.ఆర్.సి. ప్రభుత్వానికి, నిరుపేద ప్రజలకు మధ్య అనుసంధానంగా పనిచేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

న్యాయవాది కె.సి. బసవయ్య, సచివాలయ పోలీస్ తిరుమల ప్రశాంతి, విద్యా విభాగంకు చెందిన ప్రశాంతి కుమార్, వాలంటీర్ సాయి పాల్గొన్నారు. స్థానిక నాయకులు సురేష్ రెడ్డి వార్డులోని నిరుపేదలకు ఆర్థికసాయం అందించారు.

డి.బి.ఆర్.సి. కో-ఆర్డినేటర్ బందెల రమేష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. *




# అణగారిన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- కలెక్టర్ ఇంతియాజ్**

● గిరిజన మత్స్యకారులకు సహకారం ● గుర్తింపు కార్డులు, లైసెన్సులు జారీ ● మహిళా మత్స్యకారుల వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం

**అణగారిన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, వారికి సహకారం అందించేందుకు ప్రభుత్వం తరపున జిల్లాలోని అధికారులంతా ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని కృష్ణాజిల్లా కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అన్నారు.**

డిసెంబర్ 12, 2020న విజయవాడలో మురళీకృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో డి.బి.ఆర్.సి. సహకారంతో మహిళా మత్స్యకారులకు ఉచితంగా వలలు, ఐస్ బాక్సులు మరియు ఇతర సామాగ్రి పంపిణీ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డి.బి.ఆర్.సి. మరియు మురళీకృష్ణ ట్రస్టు వంటి సంస్థలు వేస్ట్ పిక్కర్లు, మత్స్యకారులు తదితర అణగారిన వర్గాల అభివృద్ధికై చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఇప్పటికే డి.బి.ఆర్.సి. సంస్థ అందజేసిన క్షేత్రస్థాయి నివేదిక ఆధారంగా జిల్లాలోని నిరుపేదలైన 118 కుటుంబాలను గుర్తించి వారందరికి పక్కా ఇళ్ళ నిర్మాణం కోసం లబ్దిదారుల వాటాగా చెల్లించవలసిన రూ.77,12,000/- లను సబ్‌ప్లాన్ నిధుల నుండి ప్రత్యేకంగా కేటాయించామని, పక్కా ఇళ్ళ నిర్మాణం కూడా సమయానికి పూర్తిచేసి అందజేస్తామని తెలియజేశారు. ఇంకా జిల్లాలోని నిరుపేదలను గుర్తించి వారి అవసరాలను తెలియజేసే డి.బి.ఆర్.సి. వంటి సంస్థకు ఎప్పుడూ సహకారం అందించేందుకు ముందుంటామని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మురళీకృష్ణ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కళామణి మాట్లాడుతూ అవసరంలో ఉన్న తోటివారికి సహాయం అందించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని అన్నారు. సామాజిక అభివృద్ధిలో మహిళా సాధికారత ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళా మత్స్యకారులు తాము చేస్తున్న పనిలో మెరుగైన ఆదాయం పొందేందుకు తమ నైపుణ్యాల్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. చేపలను అమ్మే క్రమంలో చక్కని శుభ్రత పాటించడం వలన కొనుగోలుదార్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. కరోనా వల్ల అత్యధికంగా ప్రాణనష్టం జరిగిన ఇటలీ దేశం లోని 'కేర్ అండ్ షేర్' సంస్థ సహకారంతో రూ.7,500/-ల విలువచేసే (వల, ఐస్‌బాక్సు, కత్తిపీట, వేయింగ్ మెషిన్, పీలర్) కిట్లను 50 మంది మహిళలకు అందజేస్తున్నట్లు తెలియజేశారు.

డి.బి.ఆర్.సి. సి.ఇ.ఒ. అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను అర్హులైన పేద, బలహీన వర్గాలకు







మహిళా మత్స్యకారులకు వలలు, ఐస్‌బాక్సులు అందజేస్తున్న మత్స్యశాఖ జె.డి. షేక్ లాల్‌మహ్మద్, మురళీకృష్ణ ట్రస్టు సి.వొ.వొ. కళామణి, డి.బి.ఆర్.సి. సి.ఇ.ఒ. అల్లడి దేవకుమార్, కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ పిల్లి రమాదేవి తదితరులు



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

అందించేందుకు డి.బి.ఆర్.సి. కమ్యూనిటీకి, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తోందని అన్నారు. దేశ అభివృద్ధి మహిళల ప్రగతిపై ఆధారపడి ఉంటుందన్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి మాటలను జ్ఞాపకం చేసుకుంటూ కమ్యూనిటీ లోని మహిళల అభివృద్ధికి అన్నివిధాలా తోడుంటామని తెలియజేశారు.

ఏ వృత్తిలోనైనా స్థిరత్వం సాధించేందుకు ప్రతిఒక్కరూ తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. చేస్తున్న వృత్తిలో గౌరవం, గుర్తింపు పొందేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఫిషరీస్ జె.డి. షేక్ లాల్‌మహ్మద్ మాట్లాడుతూ గిరిజన మత్స్యకారులతో సొసైటీలు ఏర్పాటు చేసి వ్యాపారాభివృద్ధికి తగిన సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

డి.బి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ పిల్లి రమాదేవి గారు మాట్లాడుతూ విజయవాడలోని పోరంకి, పెనమలూరులో ఎంతోమంది వేస్ట్ పిక్కర్లు కనీస సౌకర్యాలు కూడా లేకుండా శ్మశాన వాటికలలో దుర్భరంగా జీవనం సాగిస్తున్నారని, వారి పరిస్థితిని గమనించి వారికి సహాయం చేయాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను తక్షణమే పరిశీలించి ఆధార్ మరియు రేషన్‌కార్డులు లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులతోపాటు ఇళ్ళ స్థలాలు కూడా కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. *



# డి.బి.ఆర్.సి. కృషితో ప్రభుత్వ గుర్తింపు లభించిన గిరిజన మత్స్యకారులు

**వీళ్ళు బ్రతుకుతెరువు కోల్పోయి విజయవాడ నగరానికి వలస వచ్చిన చెంచులు, యానాది తెగలకు చెందినవారు. చేపలు పట్టడం మరియు వాటిని అమ్మగా వచ్చిన ఆదాయం మాత్రమే జీవనాధారం. నిరక్షరాస్యత మరియు సమాజం నుండి వివక్షను ఎదుర్కొంటున్న మత్స్యకారులు. చదువు లేకపోవడం, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గూర్చి అవగాహనా లేమితో అనేక సంవత్సరాలుగా దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారు.**

ఇటువంటివారు విజయవాడలోని వైఎస్సార్ కాలనీ, జక్కంపూడి, కీసర మొదలైన ప్రాంతాలలో దాదాపు 120 కుటుంబాలవారు ఉన్నారు. వీరి సమస్యలను గుర్తించిన డి.బి.ఆర్. సి. ప్రతినిధులు వీరికి అండగా నిలిచేందుకు నడుంబిగించారు. తమ వృత్తిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా వారిని అడిగి తెలుసుకుంది. చేపలు పట్టి అమ్ముకోవడం వీరందరికీ కుల వృత్తి అయినప్పటికీ వీరిలో ఎవ్వరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు, చేపలు పట్టేందుకు లైసెన్సులు లేకపోడంతో ఇతరులు వీరిని నదిలోకానీ, స్థానిక కాలువల్లోకానీ చేపలు పట్టేందుకు అనుమతించేవారు కాదు. ఒక్కోసారి పట్టుకోనిచ్చినా నదిలో వలలు వేసేందుకు ఒప్పుకునేవారు కాదు. ఇటువంటి పరిస్థితుల్లో చేసేదేమీ లేక ఇంకొక వృత్తిని ఎంచుకుని అందులో ఇమడలేక కాలువలు, గుంటలలో చేపలు పడుతూ చాలీచాలని ఆదాయంతో సతమతమవుతున్నారు. వీరి ఇబ్బందుల్ని, వీరి జీవన స్థితిగతులను వివరిస్తూ డి.బి.ఆర్.సి. మత్స్యశాఖ అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు అందించింది. డి.బి.ఆర్.సి. అందజేసిన నివేదికను పరిశీలించిన అధికారులు తమ శాఖ తరపున క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి, అవి వాస్తవాలు అని గుర్తించి 100 మందికి లైసెన్సులు, మరో 65 మందికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీచేశారు.

అయితే లైసెన్సులు వచ్చినప్పటికీ వీరిలో చాలామందికి చేపలు పట్టేందుకు సరైన వలలు లేక, కొన్నిసార్లు పట్టిన చేపలు అమ్మే వరకు దాచి ఉంచేందుకు అనువైన ఐస్‌బాక్సులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను స్థానిక మురళీకృష్ణ ట్రస్టు సి.వొ.వొ. కళామణి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. వెంటనే స్పందించిన ట్రస్టువారు మత్స్యకారులకు అవసరమైన వలలు, ఐస్‌బాక్సు, కత్తిపీట, పీలర్, వేయింగ్ మెషిన్‌లతో కూడిన కిట్లను అందజేయడం జరిగింది. *




# వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేకోవడం బాధాకరం

**- సాంఘిక సంక్షేమశాఖ డి.డి. మధుసూధనరావు**

**వేస్ట్ పిక్కర్ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అభినందనీయమని గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటి డైరక్టర్, మధుసూధనరావు ప్రశంసించారు.**

నవంబర్ 12, 2020న గుంటూరు లోని అంబేద్కర్ భవన్‌లో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ పిక్కర్ల సామాజిక ఆర్థికాభివృద్ధిపై అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధుసూధనరావు మాట్లాడుతూ అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ం అమలులో ఉన్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడంలో నేటికీ వేస్టు పిక్కర్లు వెనుకబడి ఉండడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు లేక ఇబ్బందిపడుతున్న వేస్ట్ పిక్కర్లు వివరాలను నివేదిక రూపంలో అందించినట్లయితే వేస్ట్ పిక్కర్ల తరపున జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి వీరి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాక వేస్ట్ పిక్కర్లతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేస్ట్ పిక్కర్ల అభివృద్ధిలో భాగంగా డి.బి.ఆర్.సి. తరపున పూర్తి సహకారం అందిస్తానని తెలియజేశారు. ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, స్కాలర్ షిప్‌లు మొదలైన అవకాశాలను పిల్లల అభివృద్ధికై, వారి చక్కని భవిష్యత్తుకై వినియోగించుకోవాలని సూచించారు.

ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లందరూ పనిలో భాగంగా వారు చెత్తలోనూ అపరిశుభ్ర వాతావరణం లోనూ వుండడం వలన వారు తరచూ అనారోగ్యం బారినపడే అవకాశాలు ఉన్నాయని, కాబట్టి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు.

రోజురోజుకూ మారుతున్న పోటీ ప్రపంచంలో సామాజికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అభివృద్ధిని సాధించేందుకు ప్రతి ఒక్కరికి గౌరవం, గుర్తింపు అవసరమని వాటిని సాధించేందుకు అందరూ కలసి ముందుకు రావాలని ఖచ్చితంగా పోరాడాలని చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ కోరారు. దీనికి కారణం వేస్ట్ పిక్కర్ల జీవన విధానం, నిరక్షరాస్యత, అవగాహనా లేమి. చదువు, పని భద్రత, చక్కని జీవన విధానాలు. చదువు అంటే వేస్ట్ పిక్కర్ల పిల్లలకు అందని ద్రాక్ష అన్న అపోహను విడిచి తల్లిదండ్రులంతా పిల్లలను చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా చేస్తున్న పనిని సులభతరం చేసుకునేందుకు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుల ం బి. రమణమూర్తి, డి.బి.ఆర్.సి. నగర కోఆర్డినేటర్లు జూలపల్లి మంజుల, వడ్డే రవితేజ, బందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పరిసర ప్రాంతాలలోని 53 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *




# వేస్ట్ పిక్కర్లకు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమము

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తెనాలి కొలకలూరులోని వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల చొప్పు బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె.సి. బసవయ్య, జి. రవిరాజు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నగర కోఆర్డినేటర్ బి. రమేష్, డిజిటల్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయితి సెక్రటరీ, తేజస్విని పాల్గొన్నారు. *

# దళిత, గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హైదరాబాద్



సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న
కేంద్రీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ **లక్ష్మీ నారాయణ**

**దళిత, గిరిజనులకు ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్రీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం అమలుపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు.**

సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళిత, గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలను ప్రశ్నించాలన్నారు. దళితులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం పరిశ్రమలకు మాత్రం భూములను ధారాదత్తం చేస్తుందన్నారు. దళితుల అభివృద్ధికి 85 వేల కోట్లు కేటాయించి 47 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్యాయం చేస్తుందన్నారు. దళితులను హత్యల ం చేసిన దుండగులను శిక్షించకుండా నష్టపరిహారం తీసుకోమని చెప్పడం బాధాకరమని అన్నారు. పాత చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా కొత్తచట్టాలు తీసుకురావడం తగదని అన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారా నిధులను సాధించుకోవాలన్నారు. విద్యకు 20 శాతం నిధులను కేటాయించి 10 శాతం నిధుల్ని మాత్రమే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఖర్చు చేయడం పాలకులకు తగదని విద్యానిపుణులు వెంకటరెడ్డి హితవు పలికారు. ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీ బడ్జెట్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి. శంకర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మనాయక్, ఎస్సీ కులాల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం, అమన్ వేదిక ప్రతినిధి ఇందిర, డి.బి.ఆర్.సి. ప్రతినిధి ఝాన్సీ, హైదరాబాద్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు పులి కల్పన, వివిధ సంఘాల నాయకులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి ప్రసాద్, రైతుసంఘం నేత శోభన్ నాయక్, బియంపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి వెంకన్న, తెలంగాణ ప్రజాసంఘాల జెఎసి నాయకులు కొమ్ము తిరుపతి, న్యాయవాది రమేష్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమళ్ళ రాములు, తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ భూమన్న తదితరులు పాల్గొన్నారు. ★

## భూ పంపిణీ దళితుల హక్కుగా మారాలి

హైదరాబాద్



భూ సదస్సులో ప్రసంగిస్తున్న **సారంపల్లి మల్లారెడ్డి**

**విస్తృతమైన ప్రచారం ఒక ఆయుధమని, రాష్ట్ర సర్కారు దళితులకు ఇచ్చిన 3 ఎకరాల భూమి పంపిణీ హామీ, అందులోని సానుకూలతల ం, లోపాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజలకు చేరేలా కార్యక్రమాలు రూపొందించాలని ఎ.ఐ.కె.యస్. ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి పిలుపునిచ్చారు.** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళితులకు భూ పంపిణీ, భూమిపై హక్కులు, సవాళ్ళు-పరిష్కారాలు అనే అంశంపై రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు భూమితోపాటు పరికరాల ం ఇవ్వడం, నీటి సౌకర్యం కల్పించడం పంటలను ప్రభుత్వమే కొనడం వంటి చర్యలు వల్ల కొంతైనా దళిత రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

కె.వి.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు రాష్ట్రంలో రెండు శాతం దళితులకు కూడా భూ పంపిణీ జరగలేదని, భూమి ఇవ్వలేకపోతే ప్రత్యామ్నాయంగా అర్హత గల ప్రతి కుటుంబానికి రూ.21 లక్షలు ఇవ్వాలని సూచించారు. డి.బి.ఆర్.సి. కోఆర్డినేటర్ శంకర్ మాట్లాడుతూ భూ పంపిణీని హక్కుగా మార్చాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కన్నెగంటి రవి, పి.ఎం.సి. రాష్ట్ర కన్వీనర్ శివలింగం, న్యాయవాది రమేష్, సామాజికవేత్త కల్పన, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ★

# మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న కులాధిపత్య సమాజం

**భారత రాజ్యాంగం పౌరులందరికి సమాన హక్కులు ప్రసాదించినా, ప్రభుత్వాలు అనేక రక్షణ చట్టాలు రూపకల్పన చేసినా కులాధిపత్య సమాజం వలన దళిత, గిరిజన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యదర్శి అల్లడి దేవకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.**

గుంటూరు లాడ్జ్ సెంటర్ లోని డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్ని ప్రసంగించారు.

దేవకుమార్ మాట్లాడుతూ జాతీయ నేర పరిశోధన విభాగం ఇటీవల విడుదల చేసిన వివరాల ప్రకారం 2019 సంవత్సరంలో దళితులపై దాడులు 23 శాతం, గిరిజనులపై దాడులు 26.4 శాతం పెరిగాయని వివరించారు. దేశంలో ప్రతి 18 నిమిషాలకు దళితులపై ఒకటి, ప్రతి 60 నిమిషాలకు గిరిజనులపై ఒకటి నేరం చొప్పున జరుగుతున్నాయని వివరించారు. ప్రతిరోజు ముగ్గురు దళిత, గిరిజన మహిళలు అత్యాచారాలకు బలైపోతున్నారని తెలియజేశారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా హైకోర్టు మాజీ న్యాయమూర్తిని నియమించాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వొ.లను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన కోర్టులలో ఇతర కేసులను కూడా విచారిస్తున్నందు వలన దళిత గిరిజనులకు సత్వర న్యాయం చేకూరడం లేదని అన్నారు.

న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించేందుకు, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.రమణమూర్తి, నాగలక్ష్మి, వద్దే రవితేజ, బి. రమేష్, మంజుల పాల్గొన్నారు. *








నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్







# దళిత హక్కులూ మానవ హక్కులే

## దళితులపై

- ప్రతి 18 నిమిషాలకు ఒక నేరం, ఘోరం
- ప్రతి రోజూ 3 మంది దళిత మహిళలపై అత్యాచారాలు
- ప్రతి 7 రోజులకు 13 మంది దళితుల హత్యలు

## గిరిజనులపై

- ప్రతి గంటకు ఒక నేరం, ఘోరం
- ప్రతి 7 రోజులకు 19 మంది గిరిజన మహిళలపై అత్యాచారాలు
- ప్రతి నెలా 12 మంది గిరిజనుల హత్యలు
- **2019 లో దళితులపై పెరిగిన దాడులు, అత్యాచారాలు 7.3 %**
- **2019 లో గిరిజనులపై పెరిగిన దాడులు, అత్యాచారాలు - 26.4 %**
- ఎస్సీలపై దాడులు జరిగిన సంఘటనల్లో విచారణ కొరకు పెండింగ్‌లో వున్న కేసుల సంఖ్య 62,195
- ఎస్టీలపై దాడులు జరిగిన సంఘటనల్లో విచారణ కొరకు పెండింగ్‌లో వున్న కేసుల సంఖ్య - 10,878
- ఎస్సీలపై దాడులు జరిగిన సంఘటనల్లో కోర్టుల్లో విచారణకు వచ్చిన కేసుల సంఖ్య - 2,04,191
- ఎస్టీలపై దాడులు జరిగిన సంఘటనల్లో కోర్టుల్లో విచారణకు విచారణకు వచ్చిన కేసుల సంఖ్య - 33,583
- 2019 చివరి నాటికి కోర్టుల్లో పెండింగ్‌లో వున్న ఎస్సీలపై అత్యాచారాల కేసులు - 93.8 శాతం
- 2019 చివరి నాటికి కోర్టుల్లో పెండింగ్‌లో వున్న ఎస్టీలపై అత్యాచారాల కేసులు - 91.4 శాతం

## ఇది

**జాతీయ నేర పరిశోధన సంస్థ 2019 నివేదికలోని భయంకరమైన వాస్తవాలు. కనీసం పోలీస్ స్టేషన్ గడపదొక్కని నేరాలు, ఘోరాలు ఇంకా ఎన్ని ఉంటాయో? ఒక్కసారి ఆలోచించండి.**

## అందుకే

- ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించాలి.
- న్యాయ వ్యవస్థలో దళితులకు, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలి.
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లకు జుడీషియల్ అధికారాలు ఇవ్వాలి.
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులను నియమించాలి.
- జస్టిస్ పున్నయ్య కమిటి సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో.ల అమలుపై అధ్యయనం చేసి ఆయా జి.వో.లను పటిష్టంగా అమల ఎపరచాలి.
- ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటుచేసి వాటిని పటిష్టపరచాలి.
- ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టుల్లో ఆయా కేసులను మాత్రమే విచారించి సత్వర న్యాయం అందించాలి. ★

నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని
# ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి

**ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం-2013 పేరును "ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం" గా మార్చుతూ చట్టాన్ని సవరించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యదర్శి శ్రీ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి సూచించారు.**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో గుంటూరు అరండల్ పేట లోని హోటల్ వి రాయల్ పార్క్‌లో యస్.సి., యస్.టి. సబ్‌ప్లాన్ చట్టం అమలు- బడ్జెట్ కేటాయింపులు, వినియోగంపై జరిగిన రాష్ట్రస్థాయి ప్రజా సమీక్షా సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్ని ప్రసంగించారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన అందరికీ చేరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంస్థలు, సంఘాల ప్రతినిధులు 150 మంది చర్చించి, ఆమోదించిన ఈ క్రింది సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాలని తీర్మానించడమైనది. *




**సిఫార్సులను విడుదల చేస్తున్న** **చుక్కా నాగభూషణం** (ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు), **కె. సాల్మన్‌పాల్** (ల్యాంప్ డైరక్టర్), **టి.అశోక్‌కుమార్** (డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్, డి.ఆర్.డి.ఎ.), **బి. కోటేశ్వరరావు** (న్యాయవాది), **శిఖా నరసింహారావు** (రైతు స్వరాజ్య వేదిక), **గురజాల రాజేశ్వరరావు** (బడ్జెట్‌వాచ్ ప్రకాశం జిల్లా), **పి. రవీంద్రనాథ్** (ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా), **చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్** (ప్రోగ్రాం కోఆర్డినేటర్), **పిల్లి రమాదేవి** (కృష్ణా జిల్లా కోఆర్డినేటర్), **సింగవరపు జ్యోతి** (పశ్చిమ గోదావరి జిల్లా కోఆర్డినేటర్), **మల్లెల చిన్నప్ప** (గుంటూరు జిల్లా కోఆర్డినేటర్), **గోసాల ఝాన్సీ** తదితరులు.

# సిఫార్సులు

**1. ఆంధ్రప్రదేశ్ యస్.సి., యస్.టి. సబ్‌ప్లాన్ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ యస్.సి., యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి.**

కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ స్థానంలో తీసుకువచ్చిన నీతి ఆయోగ్ సిఫారసులను అనుసరించి ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపివేయడం వలన ఈ ఆర్థిక సంవత్సరం 2017-18 వార్షిక బడ్జెట్ నుండి ఒకే బడ్జెట్ విధానం అమల్లోకి వచ్చింది. దీనివలన ఎన్నో ఏళ్ళ నుండి ఉద్యమించి దళిత గిరిజనులు సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టానికి విలువ లేకుండా పోతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టక ముందే ఈ చట్టాన్ని సవరించి యస్.సి. యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి.

**2. సబ్‌ప్లాన్ నిధులను దళిత, గిరిజనులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు మాత్రమే ఖర్చు చేయాలి:**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం యస్.సి. సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 44 శాఖల ద్వారా, యస్.టి., సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 43 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నది. వీటిలో చాలా శాఖలు దళిత గిరిజనులకు ప్రత్యక్షంగా ఎటువంటి లబ్ధి చేకూర్చడం లేదు.

**3. సబ్‌ప్లాన్ నిధులను నేరుగా యస్.సి., యస్.టి., నోడల్ ఏజెన్సీలకే ఇవ్వాలి:**

కేటాయించిన మొత్తం బడ్జెట్‌ను నేరుగా నోడల్ ఏజెన్సీలకు అప్పగించి కార్యక్రమాల రూపకల్పన, నిధుల కేటాయింపు, పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలి.

**4. సబ్‌ప్లాన్ చట్టానికి ఉన్న కాలపరిమితిని తొలగించాలి:**

సబ్‌ప్లాన్‌కు విధించిన 10 సం॥ల కాల పరిమితి 2023 కు ముగియనున్నది. కావున ఆ కాల పరిమితిని తొలగించాలి.

**5. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సం॥లో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చు చేయాలి.**

**6. సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి:**

ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం గత 5 సం॥లలో (2014-2019) జరిగిన నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి, ఆ కాలంలో సబ్‌ప్లాన్ ద్వారా ఖర్చు పెట్టిన నిధుల వినియోగం, అభివృద్ధి చెందిన కుటుంబాలు, వ్యక్తుల, నివాస ప్రాంతాలపై నివేదిక రూపొందించి అసెంబ్లీలో చర్చించాలి.

**7. సబ్‌ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి:**

ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ఏర్పరచినట్లు సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమించాలి.

**8. సబ్‌ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయా వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా పథకాల రూపకల్పన, బడ్జెట్ కేటాయింపులు జరపాలి.**

**9. ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి:**

చట్టంలోని సెక్షన్ 22(1) ప్రకారం సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలి, వాటికి ఆయా జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ యం.ఎల్.ఎ. / యం.పి.లు/ యమ్.యల్.సి. లలో ఒకరిని చైర్‌పర్సన్‌గా నియమించాలి.

**10. రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటి:**

ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షణ చేయుటకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'అప్నా' తరహా వ్యవస్థను ఏర్పాటు చేసి పౌర సంఘాలను, యన్.జి.ఒ.లను భాగస్వాములను చేయాలి.

**11. ఎస్సీ, ఎస్టీ సాధికారత విజన్ డాక్యుమెంట్:**

దళిత గిరిజనులు మరియు ఇతరుల మధ్య అభివృద్ధిలో ఉన్న అంతరాలను అధ్యయనం చేసి రాబోవు దశాబ్దానికి దళిత, గిరిజనుల సాధికారత దిశగా డాక్యుమెంట్ రూపొందించి అమలు చేయాలి. *



సోలార్ వీధి దీపాలు



సోలార్ లైట్లు

# చీకటి బ్రతుకుల్లో సోలార్ వెలుగులు

- స్థానిక దాతల సహకారంతో సోలార్ లైట్లు
- వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి అధికారుల చొరవ
- డి.బి.ఆర్.సి. కృషితో వేస్ట్‌పిక్కర్ల వెలుగుబాట

నిరక్షరాస్యత మరియు అవగాహనా లేమితో నేటికీ దుర్భరంగా జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లను చైతన్యవంతులను చేసి వీరందరినీ అభివృద్ధి వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించేందుకు నిరంతరం కృషి చేస్తోంది డి.బి.ఆర్.సి. అంతేకాకుండా వేస్ట్ పిక్కర్ల పిల్లలు వారి తల్లిదండ్రుల్లానే చెత్తలోనే బాల్యాన్ని, బ్రతుకుల్ని వెళ్ళదీయకుండా ఉండేందుకు వివిధ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తోంది డి.బి.ఆర్.సి. ప్రతి కార్యక్రమంలోనూ స్థానిక అధికారులను, దాతలను భాగస్వామ్యం చేస్తూ వారిలో సామాజిక స్ఫూర్తిని రగిలిస్తోంది.





నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్


మాస్కులు, గ్లౌజుల ఉచిత పంపిణీ

ఒకరోజు డి.బి.ఆర్.సి. గుంటూరు నగర కోఆర్డినేటర్ రవితేజ స్థానిక గ్రామ సచివాలయంలో ఆధార్ కార్డుల నిమిత్తమై వెళ్ళి అక్కడున్న గ్రామ రెవెన్యూ అధికారి సాగర్‌ను కలిసి వేస్ట్ పిక్కర్ల సమస్యలను వివరించి దళిత సాధికారత 'న్యూస్‌లెటర్'ను అందజేశారు. ఆయన డంపింగ్ యార్డును సందర్శించి నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రులతో పాటుగా చెత్తలో, మురుగు వాసనలో రోజులు గడిపేస్తున్న వేస్ట్ పిక్కర్ల పిల్లల్ని చూసి చలించిపోయారు. వెంటనే ఆయనకు పరిచయం ఉన్న డాక్టరు శ్రీవిద్య గారికి ఈ పిల్లల పరిస్థితిని వివరించి వీరికి సహాయం చేయవలసిందిగా కోరారు. ఆ మరునాడే డాక్టర్ శ్రీవిద్య గారు ఈ ప్రాంతాన్ని సందర్శించి సరైన వసతి లేక ఎండకి ఎండి చలికి ముగ్గిపోతున్న వీరికోసం దుప్పట్లు మరియు బియ్యం పంపిణీ చేశారు. వారి వారిని సమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని ఇంతకుముందు ఎవరైనా సాయం చేశారా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అయితే డి.బి.ఆర్.సి. వారు తప్ప తమకు వేరే ఎవరూ ఇప్పటివరకూ సహాయం చేయలేదనీ, వారే ఆధార్, రేషన్ కార్డు, క్యాస్టు సర్టిఫికెట్ ఇప్పించడం మొదలు లాక్‌డౌన్ సమయంలో కూడా 3 నెలల పాటు నిత్యావసరాలను అందించి ఆదుకున్నారని తెలియజేశారు. డాక్టర్ శ్రీవిద్యగారు డి.బి.ఆర్.సి. గుంటూరు సిటీ కోఆర్డినేటర్ వద్దే రవితేజను ఫోన్‌లో సంప్రదించి తనవంతుగా వేస్ట్ పిక్కర్లకు కొంత సహకారం అందిస్తానని, వీరికి ఉపయోగకరంగా ఉండే అవసరాలను గూర్చి అడుగగా రోజువారీ అవసరాలకు నీటిని నిల్వ ఉంచుకునేందుకు డ్రమ్ములు, ఇంటికి కనీసం ఒక సోలార్ బల్బుతో అయినా కరెంటు వసతి కల్పిస్తే బాగుంటుందని తెలియజేయడంతో వెంటనే డాక్టర్ శ్రీవిద్య గారు నడిపిస్తున్న ఆరుణ్య సొసైటి తరపున డంపింగ్ యార్డులో నివసిస్తున్న 25 కుటుంబాలకు నీటిని నిల్వ ఉంచుకునేందుకు డ్రమ్ములు (25), చీకటిలో ఇబ్బంది పడకుండా సోలార్ కరెంటు స్తంభం (1), సోలార్ లైట్‌లు (10), చెత్త ఏరేటప్పుడు మరియు వేరు చేసేటప్పుడు అవసరమైన రక్షణ పరికరాలను మాస్కులు (35), కొన్ని అత్యవసర మందులు, పిల్లలందరికీ క్రొత్త బట్టలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం వీరంతా పని చేసేటప్పుడు రక్షణ పరికరాలు ఉపయోగిస్తున్నారు, అదేవిధంగా నీటిని నిల్వ ఉంచే సౌకర్యం ఉండడంతో అందరూ ప్రతి రోజూ స్నానం చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నారు. సోలార్ లైట్లతో రాత్రులు చీకటిలో పురుగుపుట్ర భయం లేకుండా వెలుగులో నిర్భయంగా నిద్రపోతున్నారు. వి.ఆర్.ఒ. సాగర్ గారి చొరవ, డాక్టర్ శ్రీవిద్య గారి సహకారం, డి.బి.ఆర్.సి. నిరంతర కృషితోనే ఈ మార్పు సాధ్యమైంది. *


ఉచిత పంపిణీ చేయబడిన నీళ్ళ డ్రమ్ములు



డి.బి.ఆర్.సి. ఆధ్వర్య

14 నవంబర్ 2020 నుండి

# బాలల హక్కుల



నేటి బాలలే రేపటి పౌరులు. బాలలు భవిష్యత్ మానవ వనరులు. అయితే నేటికీ బాలల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం, సమాజం విఫల మౌతూనే ఉన్నాయి. నిరక్ష్యరాస్యత, దారిద్ర్యం, నిరుద్యోగం మరియు వివక్షత వంటి పరిస్థితుల కారణంగా నగరాలు, పట్టణాల్లోని మురికివాడలు, మారుమూల గ్రామాలు, తండాలలో నివసిస్తున్న వేలాదిమంది దళిత, గిరిజన అత్యంత వెనుకబడిన సంచార జాతులకు చెందిన బాలలు కనీస హక్కులకు కూడా నోచుకోకుండా నిర్వీర్యమౌతున్నారు. అటువంటి బాలలకు చదువు పట్ల, జీవితం పట్ల వాళ్ళ హక్కుల పట్ల అవగాహనను కల్పించి ప్రధాన బాలల స్రవంతిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంలో భాగంగా నవంబర్ 14 బాలల దినోత్సవం, నవంబర్ 20 బాలల హక్కుల దినోత్సవాల పురస్కరించుకుని 14 నవంబర్ 2020 నుండి 20 నవంబర్ 2020 వరకు “బాలల హక్కుల వారోత్సవాల” ను నిర్వహించింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్






...ంలో రాష్ట్ర వ్యాప్తంగా

...తి 20 నవంబర్ 2020 వరకు

# ...ం వారోత్సవాలు

ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలను వారి ప్రాథమిక హక్కులైన జీవించే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్యంగా ఉండే హక్కు, సంరక్షణ హక్కు మొదలైన బాలల హక్కులను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. బాలల ఆరోగ్యం, అభివృద్ధిలో భాగంగా పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. 14 సం॥ల లోపు బాలలు తప్పనిసరిగా చదువుకోవాలని మరియు పిల్లలంతా చక్కగా చదువుకునేలా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ తదితర ప్రభుత్వ పథకాలను గూర్చి క్లుప్తంగా వివరించడం జరిగింది. చిన్నతనంలోనే పిల్లలకు బాల్య వివాహాలు చేయడం వలన కలిగే అనర్థాలను అందరికీ అర్థమయ్యేలా "పప్పెట్ షో" ద్వారా తెలియజేయడం జరిగింది. అంతేకాక బాలబాలికలు ఎంతో మంది వారికి తెలిసీ తెలియకుండానే అనేక విధాలుగా లైంగిక హింసకు గురి అవుతున్నారు. కాబట్టి వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించి అసభ్య ప్రవర్తన ఎదురైన పరిస్థితుల్లో ఏవిధంగా ఎదిరించి తమని తాము రక్షించుకోవాలో తెలియజేయడం జరిగింది. వారోత్సవాల్లో చివరి రోజున బాలలందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది.

డి.బి.ఆర్.సి. పని ప్రాంతాలైన గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో జిల్లా కో-ఆర్డినేటర్లు, సిటీ కో-ఆర్డినేటర్లు మరియు కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో ఈ బాలల హక్కుల వారోత్సవాలు










విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ వారోత్సవాల్లో గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లోని **97** ప్రాంతాల్లోని **6726** మంది పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాల్య వివాహాలకు దూరంగా ఉంటామని, పిల్లలంతా చక్కగా చదువుకునేలా ప్రోత్సహించి వారి హక్కుల్ని కాపాడుతాం అని తెలియజేశారు. పిల్లలంతా ఈ వారోత్సవాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. *

# సబ్‌ప్లాన్ లక్ష్యాల మేరకు నిధుల కేటాయింపు, వినియోగం జరిగేలా బడ్జెట్‌వాచ్ టీం సభ్యులు కృషి చేయాలి - అల్లడి దేవకుమార్

**డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ వివిధ జిల్లాల టీం సభ్యులకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మరియు బడ్జెట్ కేటాయింపులు, వినియోగంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరులలో నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయా జిల్లాలకు చెందిన బడ్జెట్‌వాచ్ టీం సభ్యులతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తం 124 మంది సభ్యులకు శిక్షణను అందించారు.**

ఈ శిక్షణలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగంలో పొందుపరచిన ముఖ్యమైన ఆర్టికల్స్ గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం 1974 ప్రారంభించిన గిరిజన సబ్‌ప్లాన్, 1979లో ప్రారంభించిన స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ పునాది రాజ్యాంగంలోని ఆర్టికల్ 46లో ఉందని తెలియజేశారు. అసలు సబ్‌ప్లాన్ ఎందుకు, ఎవరికోసం ప్రారంభించబడింది, సబ్‌ప్లాన్ యొక్క ఉద్దేశ్యాలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యొక్క చరిత్ర, అలాగే బడ్జెట్ తయారు, ఆమోదం, విడుదల యొక్క ప్రక్రియ గురించి ప్రధాన వక్తగా పాల్గొన్న అల్లడి దేవకుమార్ వివరించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, దాని ద్వారా ఎవరికి లబ్ధి చేకూరాలి, నోడల్ ఏజెన్సీ యొక్క పాత్ర, బడ్జెట్ కేటాయింపు ప్రక్రియ, రాష్ట్ర అభివృద్ధి మండలి, నోడల్ ఏజెన్సీ, జిల్లా సబ్‌ప్లాన్ పర్యవేక్షణ కమిటీ విధులు-బాధ్యతల గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో వక్తలుగా చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జాన్ కెన్నడి పాల్గొన్నారు. కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ పిల్లి రమాదేవి, ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, పశ్చిమ గోదావరి కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి సమన్వయం చేశారు. *












# దళిత గిరిజన బడ్జెట్‌వాచ్

Budget watch

## (దళిత గిరిజన బడ్జెట్ నిఘా & పర్యవేక్షణ కమిటి)

### ఉద్దేశ్యం:

ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ బడ్జెట్ ద్వారా ఆయా వర్గాల అభివృద్ధికి ప్రభుత్వము వివిధ శాఖల ద్వారా కేటాయిస్తున్న నిధులు సద్వినియోగం అయ్యే విధంగా కృషిచేసి దళిత గిరిజనుల జీవన స్థితి గతులను మెరుగుపర్చడం.

### ముఖ్య కార్యక్రమాలు:

- సబ్‌ప్లాన్ చట్టం క్రింద కేటాయిస్తున్న నిధులు, అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను గురించి దళిత, గిరిజనులకు అవగాహన కల్పించే విధంగా క్షేత్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం.
- ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సాధికారత కోసం పనిచేస్తున్న వ్యక్తులు, సంఘాలు, సంస్థలకు సబ్‌ప్లాన్ చట్టం, వివిధ శాఖలు అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అవసరమైన శిక్షణలు ఇవ్వడం.
- సబ్‌ప్లాన్ బడ్జెట్ ద్వారా అమలు పర్చబడుతున్న ప్రత్యేక పథకాల అమలు తీరును అధ్యయనం చేయడం.
- చట్ట ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించి, సమర్థవంతంగా ఖర్చు పెట్టేవిధంగా ప్రభుత్వం, అధికారులు, శాసన సభ్యులతో నిరంతరం అడ్వకసీ నిర్వహించడం.
- నిధుల వ్యయంపై క్షేత్ర స్థాయిలో పరిశీలన, సర్వేలు జరిపి ప్రభుత్వానికి, పౌర సమాజానికి నివేదికలు ఇవ్వడం.
- క్షేత్ర స్థాయిలో దళిత, గిరిజన ప్రాధాన్యతలను గుర్తించి వాటికి అనుగుణంగా నూతన పథకాలు రూప కల్పనకు ప్రభుత్వానికి సూచనలివ్వడం.
- కమిటి దృష్టికి వచ్చిన సమస్యలను ఉమ్మడిగా అధికారులను కలిసి అందజేయాలి.
- సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మొదలైన ప్రభుత్వ శాఖల అధికార్లను కలిసి ఆయా శాఖలు అమలచేస్తున్న పథకాలు, వాటి కోసం మంజూరైన నిధులు, చేస్తున్న వ్యయంపై చర్చించాలి.
- క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సంఘాలు, సంస్థల కార్యకర్తలకు అవసరమైన సమాచారాన్ని, శిక్షణను అందించాలి.
- జిల్లా స్థాయి బడ్జెట్ పర్యవేక్షణ కమిటి జి.వో.నం. 34 ప్రకారం సక్రమంగా జరిగే విధంగా కమిటీకి కన్వీనరైన సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికార్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలి. ★


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




# వేస్ట్ పిక్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటి 2వ సర్వసభ్య సమావేశము

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రోత్సాహంతో స్థాపించబడిన వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్, గుంటూరు యొక్క 2వ సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పాలపర్తి అక్కమ్మ గారి అధ్యక్షతన అక్టోబర్ 22, 2020 న గుంటూరులోని డా॥ బి.ఆర్. అంబేద్కర్ భవన్ నందు నిర్వహించబడింది.**

మొదట 10 మంది వేస్ట్ పిక్కర్లతో మొదలయ్యి ప్రస్తుతం 280 మంది సభ్యులతో అందరూ పొదుపు చేసుకుంటూ రుణాలు పొందుతూ విజయవంతంగా ఈ కో-ఆపరేటివ్ సొసైటీ ముందుకు సాగుతుందని సొసైటి సి.ఇ.ఒ. చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ తెలియజేశారు. వేస్ట్ పిక్కర్లుగా జీవనం సాగిస్తూ దుర్భరమైన జీవన పరిస్థితులలో ఉన్న వేస్ట్ పిక్కర్ల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి కో-ఆపరేటివ్ సొసైటీ ఎంతగానో ఉపయోగపడుతుందని, కాబట్టి ఈ వేస్ట్ పిక్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటి చక్కగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సభ్యులందరికీ పిల ుపునిచ్చారు.

సభాధ్యక్షులు మరియు సొసైటి ఛైర్‌పర్సన్ పాలపర్తి అక్కమ్మ మాట్లాడుతూ ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అత్యధిక వడ్డీలకు అవసరాలకు డబ్బులు తీసుకుని సమయానికి తిరిగి చెల్లించలేక వేస్ట్ పిక్కర్లంతా ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ సహకార సంఘంలో చేరడం ద్వారా అవసరమైన చిన్న చిన్న రుణాలను సులభంగా పొందవచ్చుననీ తెలియజేశారు.

ఇప్పటికే సంఘంలో నెలవారీగా పొదుపు చేసుకుంటూ ఆర్థిక అవసరాలకు తక్కువ వడ్డీకే రుణాలు పొంది తిరిగి చెల్లిస్తున్న వేస్ట్ పిక్కర్లు కూడా ఉన్నారని, అదేవిధంగా సభ్యులందరూ సహకార సంఘాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కో-ఆపరేటివ్ సూపర్‌వైజర్ బందెల రమేష్ మాట్లాడుతూ సహకార సంఘంలోని సభ్యులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు సభ్యులందరిని ప్రాంతాలవారీగా గ్రూపులుగా చేస్తామని, ప్రతి గ్రూపు నుండి ఇద్దరు సభ్యులను నాయకులుగా ఉంచి వారి ప్రాంత మరియు సంఘ సభ్యుల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రోత్సహిస్తామని తెలియజేశారు.

రానున్న రోజుల్లో ఆర్థిక స్థిరత్వంతో పాటు సామాజిక స్థిరత్వం ఎంతో ముఖ్యమని, అందుకోసం నాయకత్వం మరియు సమస్యల పరిష్కార మార్గాల దిశగా సభ్యులందరూ ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటూ, సహకరించుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు కో-ఆపరేటివ్ ట్రెజరర్ దేరంగుల సీతమ్మ గారు.

ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ప్రతినిధులు జూలపల్లి మంజుల, వడ్డే రవితేజ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. *



డి.బి.ఆర్.సి. ప్రకాశం జిల్లా దర్శి ఏరియా కోఆర్డినేటర్‌గా అణగారిన కులాల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషిచేసి ఎంతోమందికి అండగా నిలిచిన

**కీ॥శే॥ యర్రగుంట్ల ఇస్సాక్ గారికి**

# అశ్రు నివాళి

మరణం: 04-10-2020




# విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

**అణగారిన వర్గాల అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని డి.బి.ఆర్.సి. సి.ఇ.ఒ. అల్లడి దేవకుమార్ అభివర్ణించారు. డిసెంబర్ 23వ తేదీన గుంటూరు రెవెన్యూ భవన్‌లో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల మహోత్సవం-2020 లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

ఉండానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు లేని తమ వర్గాల దుస్థితిలో మార్పు రావాలంటే పిల్లలు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సూచించారు. అస్పృశ్యత, అవమానం, ఆకలిని జయించి ప్రపంచ మేధావిగా ఎదిగిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ సమయంలో పిల్లలు ఆత్మన్యూనతకు గురి కాకూడదనే ఉద్దేశంతో బాలల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ పిల్లలకు చిన్నతనంలోనే పెళ్ళి చేయడం వలన ఆరోగ్యంగానూ, కుటుంబ



పరంగానూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. చక్కగా బాలికలను చదివించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు.

అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్‌కు క్రమశిక్షణగా రోజూ వచ్చి చదువుకుంటున్న పిల్లలకు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. దాతల సహకారంతో 100 మంది బాల బాలికలకు నూతనవస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల బాలికలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కార్యక్రమానికి ముందుగా బాల బాలికలు డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్ కెన్నడి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. గుంటూరు నగర కోఆర్డినేటర్లు వద్దే రవితేజ, మంజుల, రమేష్ తదితరులు పాల్గొన్నారు. *




కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# సఫాయి కార్మికులందిరకీ ఇళ్ళ స్థలాలు

## - శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్




తెనాలి నియోజకవకర్గంలోని లోని సఫాయి కార్మికులందిరకీ ఇళ్ళ స్థలాలు మంజూరుకు కృషి చేస్తానని తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 8, 2020 న తెనాలి కొత్తపేటలోని పెన్షనర్స్ భవన్ నందు నిర్వహించిన 'సఫాయి కర్మచారులకు సంక్షేమం, అభివృద్ధి మరియు రక్షణలపై అవగాహనా సదస్సు" లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదవారు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ప్రభుత్వం అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, జగనన్న విద్యాదీవెన మొ॥ అమలుచేస్తోంది. అంతేకాకుండా సంక్షేమ పథకాల అమల ంలో సమస్యలను, లోపాలను గుర్తించి పరిష్కరించేందుకు వాల ంటీర్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టిందని వివరించారు.

కాబట్టి అందరూ కూడా తమ సమస్యలను వాలంటీర్ దృష్టికి తీసుకువెళ్ళి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరతరాలుగా పర్యావరణ శ్రామికులుగా ఉంటూ సామాజిక అభివృద్ధికి తోడ్పడుతున్న సఫాయి కర్మచారులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. అందులో భాగంగానే పారిశుధ్య కార్మికుల శ్రమను, కృషిని గుర్తించి వారి వేతనాలను పెంచడం జరిగింది. అదేవిధంగా సామాజిక అభి వృద్ధికి పరోక్షంగా తోడ్పడుతున్న వేస్ట్ పిక్కర్లకు అండగా ఉంటామని తెలియజేశారు. వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికై కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. సంస్థకు తగిన సహాయ సహకారారాలను అందిస్తామని అన్నారు.

ప్రత్యేక ఆహ్వానితులైన డి.ఎస్.పి. డా॥ కె. శ్రవంతిరావ్ మాట్లాడుతూ సఫాయి కర్మచారులందరూ తమ సామాజిక హక్కుల్ని వినియోగించు కోవాలని, అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందాలని సూచించారు. ఆరోగ్యం అభివృద్ధిలో ముఖ్యమైన భాగమని అందుకోసం సఫాయి కర్మచారులందరూ తప్పనిసరిగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలంతా చక్కగా చదువుకునేందుకు అనువైన వాతావరణం ఏర్పరచడానికి **నాడు-నేడు,** బడికి వెళ్ళేందుకు అవసరమైన పుస్తకాలు, యూనిఫాం, షూస్ జగనన్న **విద్యా కానుక** ద్వారా అందిస్తూ ఇతర ఖర్చుల నిమిత్తం **అమ్మ ఒడి** పథకం ద్వారా ప్రభుత్వం సహాయాన్ని అందిస్తున్నదని, కావున సఫాయి కర్మచారులందరూ తమ పిల్లల భవిష్యత్తుకై ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని తప్పనిసరిగా వినియోగించుకుని పిల్లల్ని బడికి వెళ్ళేలా ప్రోత్సహించాలని కోరారు. సఫాయి కర్మచారుల అభివృద్ధికై కృషి చేస్తూ, ప్రభుత్వానికి, సఫాయి కార్మికులకు మధ్య వారధిగా పనిచేస్తున్న డి.బి.ఆర్.సి. కృషిని కొనియాడారు.

అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సఫాయి కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటకీ వాటిని వినియోగించుకుని లబ్ధి పొందడంలో నేటికీ సఫాయి కర్మచారులు వెనుకబడే ఉన్నారని అన్నారు. తెనాలిలో 214 కర్మచారీ కుటుంబాలను తాము సర్వే చేయగా, వీరిలో 215 మందికి ఆధార్ కార్డులు, 68 మందికి రేషన్ కార్డులు, 480 మందికి కుల ధృవీకరణ పత్రాలు లేవని వివరించారు.

ఆధార్ కార్డు, రేషన్, క్యాస్ట్ సర్టిఫికెట్లు లేకపోవడం వల న వీరంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. నివాస ధృవీకరణ పత్రాలు లేనందున ఆధార్



కార్డులు పొందలేకపోతున్నారని, దీనివల్ల రేషన్ కార్డులకు కూడా నోచుకోవడం లేదని శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన శివకుమార్ మాట్లాడుతూ ఎవరికైతే ప్రభుత్వ గుర్తింపు కార్డులు లేవో వారి వివరాలను సమగ్రంగా అందజేస్తే తప్పనిసరిగా వారికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

సి.డి.పి.ఒ. డి. గీతాంజలి మాట్లాడుతూ సఫాయి కార్మికులందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని, చిన్న పిల్లలు, గర్భిణీ, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సమయానికి తీసుకోవాలని సూచించారు. ఇంటి వద్ద ప్రసవాలు హానికరం కాబట్టి తప్పనిసరిగా వైద్యుని పర్యవేక్షణలో చికిత్స పొందాలని తెలియజేశారు.

సభాధ్యక్షులు న్యాయవాది కె.సి. బసవయ్య మాట్లాడుతూ కరోనా–లాక్‌డౌన్ సమయంలో పనులు లేక ఆకలితో బాధపడిన సఫాయి కార్మికులకు డి.బిఆర్.సి. నిత్యావసరాలను అందించి సహకరించిందని తెలియజేశారు.

మెప్మా సి.ఎమ్.ఎమ్. మాధవరావు మాట్లాడుతూ ఎన్టైటిల్మెంట్స్ కలిగివున్న సఫాయి కర్మచారులందరినీ గ్రూపులుగా చేసి సహకార సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు.

డి.బిఆర్.సి. కోఆర్డినేటర్ సి.హెచ్. అనిల్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరులో 300 మంది చెత్త ఏరుకునే వారిని మున్సిపాలిటీలో డోర్–టు–డోర్ కలెక్షన్‌లో భాగంగా పని కల్పించడం జరిగిందని తెలియజేశారు. సఫాయి కార్మికుల పని భద్రత మరియు సామాజిక భద్రతకై డి.బి.ఆర్.సి. కృషి చేస్తోందని అన్నారు. వేస్ట్ పిక్కర్లకు గుర్తింపు కార్డులు, రక్షణ పరికరాలను అందించడం మున్సిపాలిటీల బాధ్యత అన్నారు.

అన్నారు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్. సఫాయి కార్మికులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుకునేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ అందిస్తామని తెలియజేశారు. డి.బి.ఆర్.సి. సిటీ కోఆర్డినేటర్లు బందెల రమేష్, వడ్డే రవితేజల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో యడ్లలింగయ్య కాలనీ, కొలకలూరు, కఠెవరం, నందులపేట ఏరియాలలో నివసించే వేస్ట్ పిక్కరు 108 మంది పాల్గొన్నారు. ★

## జాతీయ బహుజనోద్యమ నేత

## కందుల ఆనందరావుకు అశ్రునివాళి



వ్యవసాయ కూలీ కుటుంబం నుండి వచ్చి ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షుడిగా ఎదిగారు కందుల ఆనందరావు. అనేక సందర్భాలలో దళితులపై జరుగుతున్న దురాచారాల ఘటనల్లో దళితులకు తోడుగా నిలిచి పోరాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నిర్వహణ, ప్రభుత్వాలు దళితులకు వ్యతిరేకంగా తీసుకన్న నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాడారు. ఢిల్లీ లోని ఏ.పి. భవన్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తూ నిరంతరం దళితుల అభివృద్ధికై కృషి చేసిన ఆయన 31.12.2020 న అనారోగ్యంతో మరణించారు. దళితుల అభ్యున్నతికై శ్రమించిన బహుజన నేత ఆనందరావు గారికి డి.బి.ఆర్.సి. తరపున అశ్రు నివాళి అర్పిస్తున్నాము.



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# లింగ సమానత్వం మరియు న్యాయం పై వర్క్‌షాప్ నివేదిక




రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న **కళామణి**

డి.బి.ఆర్.సి. టార్గెట్ ప్రాంతాల్లో, కమ్యూనిటీలలో సిబ్బందిలో మరియు డి.బి.ఆర్.సి. ప్రోత్సాహంతో నడపబడుతున్న వివిధ సంఘాలలో లింగ సమానత్వాన్ని, న్యాయాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో "లింగ సమానత్వం మరియు న్యాయం" పై గుంటూరు హోటల్ వి రాయల్ పార్క్ నందు అక్టోబర్ 23, 24 తేదీలలో రెండు రోజులపాటు రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌ను నిర్వహించారు.

ఈ వర్క్‌షాప్‌కు గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి 45 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రిసోర్స్ పర్సన్స్ గా శ్రీమతి కళామణి మరియు శ్రీమతి మిరియాల నళిని వ్యవహరించారు. లింగం అంటే ఏమిటో తెలిసింది చెప్పాల్సిందిగా పాల్గొన్న సభ్యులను కోరారు రిసోర్స్ పర్సన్ నళిని. లింగం అంటే ఆడ, మగ ఇద్దరూ సమానమే. ఇద్దరికీ సమాన హక్కులు ఉన్నాయి. లింగం అంటే గుర్తింపు, ఆడ, మగ మధ్య గల భేదాన్ని తెలియజేసేది లింగం. లింగం అనేది ఒక సామాజిక కట్టుబాటు వంటి వివిధ సమాధానాలు తెలియజేశారు పాల్గొన్న సభ్యులు. కొంతమంది లింగం అంటే ఏమిటో తెలియదు అని కూడా చెప్పారు.

నళిని మాట్లాడుతూ లింగం అంటే మనందరికీ ఉన్న వేర్వేరు ఆలోచనలను గూర్చి ఈ వర్క్‌షాప్ లో వివిధ అంశాలు, కార్యక్రమాల ద్వారా చర్చించి తెలుసుకుందాం అన్నారు. సభ్యులందరినీ రెండు గ్రూపులుగా చేసి (ఆడ, మగ విడివిడిగా) ఛార్టులు మరియు రోజువారీ దినచర్యలో పురుషులు, స్త్రీలు వినియోగించే కొన్ని వస్తువులను (గాజులు, జడ పిన్నులు, చెవి పోగులు, దెవ్వెన, బటన్లు మొ॥) ఇచ్చి వాటిలో ఆడవారు మాత్రమే వినియోగించేవి, మగవారు మాత్రమే వినియోగించేవి వేరు చేయమని అడిగారు. రెండు గ్రూపుల సభ్యుల స్పందన అనంతరం నళిని మాట్లాడుతూ కొన్ని వస్తువులను చూడగానే లేదా పేర్లు వినగానే ఉదా. గాజులు ఇవి ఆడ వారికి మాత్రమే అని అనుకుంటాం, కానీ నేటి అధునాతన సమాజంలో ఈ భేదా లేమీ లేకుండా తమ సౌకర్యానికి తగిన విధంగా అన్ని వస్తువులు ఆడ, మగ ఇద్దరూ ఉపయోగిస్తున్నారని తెలియజేశారు.

కళామణి మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అభివృద్ధిలో మహిళలు కీలకమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ అనేక సామాజిక కట్టుబాట్లు, సాంఘిక దురాచారాలు నేటికీ మహిళలను పురుషుల ఆధీనంలోనే ఉంచాయని, వివిధ క్లిష్ట పరిస్థితుల్లో సైతం ధైర్యంగా పోరాడి మహిళలు విజయం సాధిస్తున్నప్పటికీ వారిని కేవలం లబ్ధిదారులుగానే నేటి సమాజం గుర్తిస్తుందని వివరించారు. దీనినే లింగ భేధం అంటారని, ఇటువంటి పరిస్థితుల్లో మార్పు రావాలని, అసమానతల ం తొలగిపోయి మహిళలకు పురుషులతో సమాన గౌరవం, గుర్తింపు లభించినప్పుడే లింగ సమానత్వం సాధ్యమని కళామణి తెలియజేశారు.

**లింగం & సెక్స్ కున్న తేడాను గురించి క్రింది విధంగా తెలియజేశారు.**

| లింగం | సెక్స్ |
|---|---|
| సమాజం ఏర్పరచుకున్నది | ప్రకృతి, సహజమైనది |
| సాంఘిక ఆచారం | జీవ సంబంధమైనది |
| సామాజిక కట్టుబాటు | శారీరక నిర్మాణం / వైవిధ్యం |
| బాధ్యతలు | క్రియాశీలకంగా ఉంటుంది |

సాధారణంగా మహిళలు పురుషులు చేసే అన్ని పనులను చేయగలరని, అయితే బిడ్డకు జన్మ నివ్వడం మరియు పిల్లలకు పాలివ్వడం తప్ప పురుషులు కూడా మహిళలు చేసే అన్ని పనుల ను చేయగలరని, అయినప్పటికీ మహిళలు అనేక సందర్భాలలో వివక్షకు గురి అవుతున్నారని కళామణి వివరించారు.

ఉత్పాదక పని ఉత్పాదక పని, పునరుత్పాదక పని సామాజిక పనులను గురించి వివరించి మన దైనందిన జీవనంలో స్త్రీ, పురుషులు ఏమేరకు ఏ పనిలో ఎంత సమయం నిమగ్నమయ్యారో కనుగొనేందుకు ఒక ఎక్సర్‌సైజ్ చేయించారు.

| | ఉత్పాదక పని | పునరుత్పాదక పని |
|---|---|---|
| **దళిత మహిళ** | 10 | 6 |
| **మహిళా వేస్ట్ పిక్కర్లు** | 9 | 5 |
| **పురుషుడు (అర్బన్)** | 8 | 3 |

మహిళలు ఉత్పాదక మరియు పునరుత్పాదక పనులలో నిమగ్నమయి ఉంటారు. అదేవిధంగా సామాజిక పనులను గమనించినట్లయితే స్త్రీ, పురుషులు సమానంగా పాల్గొన్నప్పటికీ పురుషులకు దక్కే గౌరవం, గుర్తింపు స్త్రీలకు మాత్రమే లేదు అని సోదాహరణంగా వివరించారు.

ఆడది అంటే వంటింటికే పరిమితం అనేది మనం ఏర్పరచుకున్న కట్టుబాటు. అదే వంట పని మగవారు బయట చేస్తే ఉద్యోగం పురుష లక్షణం అంటూ గౌరవిస్తారు. ఒకే పని వేరువేరు చోట్ల చేయడం వలన ఆడవారికి బాధ్యత పేరుతో దక్కుతున్నది బానిసత్వం అయితే పురుషులకి దక్కుతున్నది సామాజిక గౌరవం. ఈ వ్యత్యాసం అనేది మనం ఏర్పరచుకున్న సామాజిక కట్టుబాట్లు మరియు మన ఆలోచనా విధానంలో తప్ప మరెక్కడా లేదు. ఈ వ్యత్యాసాన్ని నిర్మూలించాలంటే ముందుగా మన ఆలోచనా విధానం మారాలని నళిని కోరారు.

## ఎక్సర్‌సైజ్-3

సమాజంలో స్త్రీ పురుషులకు గల సామాజిక కట్టుబాట్లను క్రిందివిధంగా తెలియజేశారు.

| ఆడ | మగ |
|---|---|
| • ఎక్కడికిపడితే అక్కడికి వెళ్ళకూడదు | |
| • పెద్దగా నవ్వకూడదు | • ఉద్యోగం చేయాలి |
| • పెద్దలకు ఎదురు మాట్లాడకూడదు | |
| • పెద్ద చదువులు అవసరం లేదు | • బాగా చదువుకోవాలి |
| • త్వరగా పెళ్లి చేసుకోవాలి | |
| • ఇంటి పనులు అన్ని చేయాలి | |
| • ఇంటిని, పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి | • తల్లిదండ్రుల్ని, కుటుంబాన్ని చక్కగా చూసుకోవాలి |
| • పెద్దవాళ్ళకి సలహాలు ఇవ్వకూడదు | |

అదేవిధంగా నేటి సమాజంలో స్త్రీ, పురుషులకు గల సామాజిక వ్యత్యాసాలను, సామాజిక కట్టుబాట్లను స్పష్టీకరించే వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. మానవులకు అందుబాటులో ఉన్న అనేక రకాలైన వనరులు (చెట్లు, నదులు, భూమి, పశు సంపద, అడవులు, నీరు, చెత్త, భవనాలు, చదువు, జ్ఞానం, నైపుణ్యాలు మొ॥) స్త్రీ పురుషులకు ఏరకంగా అందుబాటులో ఉంటున్నాయి, వాటిపై అధికారం, యాజమాన్యం, స్త్రీ పురుషులకు ఒకే విధంగా ఉన్నదా అని గమనిస్తే చాలా వరకు వనరులు స్త్రీ పురుషులకు సమానంగా అందుబాటులో ఉన్నప్పటికీ వాటిపై అధికారం మరియు యాజమాన్యం మాత్రం పురుషులతో పోలిస్తే స్త్రీలకు చాలా తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిలో మార్పు వచ్చి స్త్రీలకు కూడా పురుషులతో సమానంగా నిర్ణయాధికారం మరియు యాజమాన్యం హక్కులు దక్కినప్పుడే లింగ సమానత్వం సాధ్యమవుతుంది.

**స్త్రీ పురుషులకు మధ్య గల అసమానతలను తొలగించేందుకు స్త్రీ పురుషులిద్దరినీ చైతన్యవంతుల్ని చేయాలి. స్త్రీలను అభివృద్ధి వైపు ప్రోత్సహించి వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని కళామణి తెలియజేశారు. ప్రాథమిక అవసరాలైన ఆహారం, వసతి, బట్టలు, త్రాగునీరు, చదువు, ఆరోగ్యం, పని మొ॥ వాటిలో స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలి. అదేవిధంగా మహిళలను అభివృద్ధి బాటలో నిలిపేందుకు మహిళలకు కూడా తగిన గౌరవము, గుర్తింపు, ఆత్మగౌరవం, నిర్ణయాధికారం, సమాన అవకాశాలు, హింస లేని స్వేచ్ఛా జీవితం అందించాలి.** అందుకు మన వంతుగా మన తోటి వారికి అవగాహన కల్పించాలి. మహిళల అభివృద్ధి కుటుంబ మరియు సామాజిక అభివృద్ధిలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియజేయాలి. అందుకు అవసరమైన వర్క్‌షాప్‌లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు నిర్వహించాలి. స్వయం సహాయక బృందాల వైపు మహిళలను ప్రోత్సహించాలి అని కళామణి తెలియజేశారు.

రెండు రోజుల వర్క్‌షాప్ ముగింపులో పాల్గొన్న సభ్యులంతా కొవ్వొత్తులు వెలిగిస్తూ రెండు రోజులలో నేర్చుకున్న విషయాలను గూర్చి ఏమి నేర్చుకున్నారో తెలియజేస్తూ భవిష్యత్తులో లింగం విషయంలో ఏవిధంగా ప్రవర్తిస్తారో తెలియజేశారు. పురుషుల ఒదరూ తమ కుటుంబంలో మరియు సమాజంలో మహిళలకు సమాన గౌరవం, గుర్తింపు ఇస్తామని, వారి అభివృద్ధిలో సహకరిస్తామని తెలిపారు. పాల్గొన్న మహిళలంతా ఇక నుండి ప్రతి విషయంలో పురుషులతో సమానంగా ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని తమకున్న హక్కులను, నైపుణ్యాలను కుటుంబ, సమాజ అభివృద్ధికై వినియోగిస్తామని తెలిపారు. *




# సవాళ్ళకు పరిష్కారాలు చూపేవాళ్లే నాయకులు

## - శాసనసభ్యులు మల్లాది విష్ణు

ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళకు పరిష్కారాలు చూపేవాళ్ళే నిజమైన నాయకులని, మహిళల్లోంచి సమర్థులైన నాయకత్వం రావాలని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో డి.బి.ఆర్.సి. నిర్వహించిన మహిళా శిక్షణా శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న హింస, వివక్ష, అణచివేతలు వర్ణనాతీతం. అనేక క్లిష్ట పరిస్థితుల్లో సైతం విజయం సాధించడంలో మహిళలు ముఖ్యపాత్ర పోషిస్తున్నప్పటికీ నేటికీ సమాజం మహిళలను లబ్దిదారులుగానే చూస్తుంది. విషయ పరిజ్ఞానం, సాంకేతికత, నైపుణ్యం వంటి అనేక అంశాలలో మహిళలు ముందున్నప్పటికీ వారికి దక్కుతున్న గౌరవ మర్యాదల ం నామమాత్రమే. ఇటువంటి పరిస్థితుల్లో మహిళల ఉనికిని చాటేందుకు, వారి సమస్యలను గూర్చి పోరాడేందుకు, మహిళల ప్రతిభను సమాజానికి తెలియజేసేందుకు ముందుగా మహిళలను చైతన్యపరచాల్సిన అవసరాన్ని గుర్తించిన డి.బి.ఆర్.సి. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలలో క్షేత్ర స్థాయిలో మహిళల సమస్యలమీద గొంతెత్తుతున్న మహిళా ప్రతినిధులను గుర్తించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు జిల్లాస్థాయి శిక్షణా శిబిరాలను నిర్వహించింది.

ఈ శిక్షణా కార్యక్రమాలలో మంచి నాయకుడు కమ్యూనిటీకి ఎందుకు అవసరం? మంచి నాయకుడు ఏ విధంగా ప్రజలతో కలిసిపోవాలి, ప్రజల సమస్యలను గుర్తించాలి, సమస్య పరిష్కారానికి ఏవిధమైన మార్గాలు ఎంచుకోవాలి, అందరితో సమ న్యాయంగా ఎలా వ్యవహరించాలి, సమస్య పరిష్కారంలో ప్రజలను ఏవిధంగా భాగస్వాములను చేయాలి, ప్రజలను శక్తివంతులను చేయడం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడేలా ప్రజలను చైతన్యపరచడం వంటి వివిధ అంశాలపై అవగాహనను కల్పించడం జరిగింది.




భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే మహిళా నాయకత్వం నేటి సమాజానికి ఎంతైనా అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు తమ్మిశెట్టి రమాదేవి అభివర్ణించారు. ఒంగోలు లోని కళ్యాణి రెస్టారెంట్ కాన్ఫరెన్స్ హాలు లో డి.బి.ఆర్.సి. నిర్వహించిన మహిళల శిక్షణా శిబిరంలో ఆమె ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.

అదేవిధంగా గ్రూప్ డైనమిక్స్‌ను ఏవిధంగా ఎదుర్కోవాలి తెలియజేయడం జరిగింది.

అంతేకాక మహిళలు పురుషుల కంటే ఏమాత్రం తక్కువ కాదనీ, సమస్య పరిష్కారంలో, కమ్యూనిటీ అభివృద్ధిలో మహిళలు పురుషుల కంటే శక్తివంతంగా పనిచేయగలరని తెలియజేసేందుకు పలు రకాల యాక్టివిటీలను నిర్వహించడం జరిగింది. నేటి సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల ను ప్రభుత్వం, సమాజం దృష్టికి తీసుకువచ్చేందుకు సమస్యల పరిష్కారానికై ధైర్యంగా పోరాడేందుకు మహిళా నాయకత్వం ఎంతో ముఖ్యమని ఈ శిక్షణా శిబిరాల ద్వారా తెలియజేయడం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా శిబిరాలలో మొత్తం 159 మంది మహిళలు పాల్గొని తామంతా మహిళా నాయకులుగా కొనసాగుతూ తమ కమ్యూనిటీ అభివృద్ధికై కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. *



గుంటూరులో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ప్రతినిధులు



ఏలూరులో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ప్రతినిధులు

# సఫాయి కార్మికుల సేవలు చిరస్మరణీయం



కరోనా సమయంలో సఫాయి కార్మికులు జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని గుంటూరు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ఛైర్‌పర్సన్ బొడ్డు సుజ్ఞానరాణి అభివర్ణించారు. డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గుంటూరు స్వర్ణభారతి నగర్‌లో నిర్వహించిన సఫాయి కార్మికుల సంక్షేమాభివృద్ధి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలను చదివించడం ద్వారా వారి ఉన్నతికి తోడ్పాటును అందించినవారం అవుతామని, వారు బాధ్యత గలిగిన పౌరులుగా ఎదుగుతారని, తద్వారా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. సమాజంలో నిరాదరణకు గురైన స్త్రీలుంటే వారికి స్వధార్ హోంల ద్వారా ఆశ్రయం కల్పించాలని కోరారు.

మిషన్‌ఫారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. స్వరూప గారు మాట్లాడుతూ పిల్లలకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలనీ, అమ్మఒడి, విద్యాదీవెన వంటి ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకుంటూ ఉన్నత చదువులు చదవాలని, క్రమశిక్షణతో మెలుగుతూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆడపిల్లల ను తప్పనిసరిగా చదివించాలని, వారు చదువుకుంటే ఆ కుటుంబం, తద్వారా సమాజ ఉన్నతి సాధ్యమవుతుందని అన్నారు.

సచివాలయం మహిళా పోలీసు షాకిరా గారు మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలను గూర్చిన అవగాహనను కలిగి ఉండాలని, డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ గారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అనవసర ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేయాలని, జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం ముందుగా డా|| బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరి సెక్రటరి కోటేశ్వరరావు గారు, డి.బి.ఆర్.సి. సిటీ కోఆర్డినేటర్ జె.మంజుల, వి. రవితేజ తదితరులు పాల్గొన్నారు. *



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా|| బి.ఆర్.అంబేద్కర్

# డి.బి.ఆర్.సి. నిర్వహించిన కొన్ని కార్యక్రమాల న్యూస్ క్లిప్పింగ్స్

## ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి



ఏలూరు(ఎడ్యుకేషన్) : భారత రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరూ కూడా పూర్తిస్థాయిలో తెలుసుకుని రాజ్యాంగానికి అనుగుణంగా బాధ్యతగా వ్యవహరించాలని పాఠశాల హెచ్ఎం [illegible] అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని లక్ష్మీరావుపేటలోని ఆర్‌సీఎం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి మాట్లాడుతూ బ్రిటీష్‌వారు మనదేశాన్ని 1947 ఆగస్టు 15న వదిలి వెళ్లిన తర్వాత రాజ్యాంగం ఎవరు రాయగలరు అని ఒక సందేహం వచ్చి దీనికి అంబేద్కర్‌ని ఎన్నిక చేసారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులతో నిండిపోయిన భారతీయులను రాజ్యాంగం ఒకటిగా చేసిందన్నారు. ఒక మనిషికి ఒకే ఓటు, ఒకే విలువ అనే సిద్ధాంతంతో పౌరులందరికీ రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ప్రసాదించిందన్నారు. ఈ రాజ్యాంగ విలువలను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో [illegible] నాయకులు [illegible], బీవీ రామారావు, డి రామచంద్ర రావు, వి రామ్మోహనరావు, టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి : విష్ణు



## దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ ఆధ్వర్యంలో తోట బండి క్షేత్రస్థాయి సందర్శన





## సాధికారతే ధ్యేయం



## పేదలకు దుప్పట్లు పంపిణీ



## దళిత గిరిజన సాధికారత పుస్తక ఆవిష్కరణ



## దళితుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే శివకుమార్



## DBRC demands changes in SC/ST Sub-Plan Act

STAFF REPORTER
GUNTUR

The Dalit Bahujan Resource Centre (DBRC) has demanded that the SC/ST Sub-Plan Act be renamed as SC/ST Development Fund Act.

During a State-level meeting held to discuss allocation and utilisation of SC/ST Sub Plan Budget, DBRC executive secretary Devakumar urged activists /social workers/ NGOs/ community leaders to ensure that the schemes meant for the welfare and development of the SCs, STs under sub-plan reached the eligible beneficiaries.

About 92 participants from different NGOs, activists, Dalit Adivasi leaders from different districts of Andhra Pradesh discussed the need for amendments in the Act for effective implementation of the SC/ST sub plan funds.

The representatives demanded that funds under the sub-plan directly reach the Dalits and Adivasis, and that the departments receiving funds design and implement exclusive schemes for the development of SC, ST communities.

The DBRC demanded that the government remove the 10 years' time limit for sub plan Act as the Act was coming to an end by 2023. Funds unspent in a financial year should to be carried forward to the next financial year and spent along with the next years allocated budget, they said.

## సబ్‌ప్లాన్ బడ్జెట్ నుండి నిధులు కేటాయింపు చేయబడి రాష్ట్రంలో అమలౌతున్న వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన ఎస్సీ, ఎస్టీల సంఖ్య

| వ. నెం. | పథకం పేరు | అర్హులైన సామాజిక వర్గము | లబ్ధి పొందిన ఎస్సీల సంఖ్య | లబ్ధి పొందిన ఎస్టీల సంఖ్య | మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | వైఎస్సార్ వాహన మిత్ర | అన్ని కులాల లోని పేదలు | 61,390 | 10,049 | 71,439 |
| 2 | వైఎస్సార్ రైతు భరోసా | అన్ని కులాల లోని పేదలు | 4,54,984 | 2,77,310 | 7,32,294 |
| 3 | వైఎస్సార్ పెన్షన్ కానుక | అన్ని కులాల లోని పేదలు | 9,44,248 | 3,40,249 | 12,84,497 |
| 4 | వైఎస్సార్ సున్నా వడ్డీ (మహిళలు) | అన్ని కులాల లోని పేదలు | 16,24,826 | 3,28,349 | 19,53,175 |
| 5 | లా నేస్తం | అన్ని కులాల లోని పేదలు | 372 | 105 | 477 |
| 6 | వైఎస్సార్ నేతన్న హస్తం | అన్ని కులాల లోని పేదలు | 852 | 316 | 1,168 |
| 7 | మత్స్యకార భరోసా | అన్ని కులాల లోని పేదలు | 439 | 293 | 732 |
| 8 | అమ్మ ఒడి | అన్ని కులాల లోని పేదలు | 8,68,233 | 2,76,155 | 11,44,388 |
| 9 | వైఎస్సార్ ఆరోగ్య శ్రీ | అన్ని కులాల లోని పేదలు | 1,34,910 | 24,689 | 1,59,599 |
| 10 | వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | అన్ని కులాల లోని పేదలు | 21,985 | 4,074 | 26,059 |
| 11 | వైఎస్సార్ వసతి దీవెన | అన్ని కులాల లోని పేదలు | 3,36,964 | 53,568 | 3,90,532 |
| 12 | జగనన్న విద్యా దీవెన | అన్ని కులాల లోని పేదలు | 3,77,270 | 75,424 | 4,52,694 |
| 13 | విదేశీ విద్యా దీవెన | అన్ని కులాల లోని పేదలు | 162 | 24 | 186 |
| 14 | ఎంఎస్ఎంఈ రీస్టార్ట్ | అన్ని కులాల లోని పేదలు | 4,093 | 810 | 4,903 |
| 15 | జగనన్న చేదోడు | అన్ని కులాల లోని పేదలు | 18,084 | 2,991 | 21,075 |
| 16 | జగనన్న గోరుముద్ద | అన్ని కులాల లోని పేదలు | 9,26,188 | 2,75,752 | 12,01,940 |
| 17 | వైఎస్సార్ సంపూర్ణ పోషణ | అన్ని కులాల లోని పేదలు | 4,82,560 | 1,80,960 | 6,63,520 |
| 18 | ఇళ్ళ స్థలాల సేకరణ | అన్ని కులాల లోని పేదలు | 5,89,238 | 1,72,536 | 7,61,774 |
| 19 | వైఎస్సార్ చేయూత | ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ & కాపులు | 5,33,141 | 1,34,282 | 6,67,423 |
| 20 | వైఎస్సార్ ఆసరా | అన్ని కులాల లోని పేదలు | 18,79,695 | 3,34,307 | 22,14,002 |
| 21 | ఉచిత గృహ విద్యుత్తు (200 యూనిట్ల వరకు) | ఎస్సీ, ఎస్టీలు | - | - | - |
| | మొత్తం | | **1,06,03,109** | **29,50,120** | **1,35,53,229** |

నోట్: క్రొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 18 నెలల కాలంలోని లెక్కల ప్రకారం



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



# భారత రాజ్యాంగ ప్రవేశిక

భారత ప్రజలమైన మేము భారత దేశాన్ని,
సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,
గణతంత్ర, రాజ్యంగా నిర్మించుకోవడానికి

పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని,
ఆలోచనలలోనూ, భావప్రకటనలోనూ, విశ్వాసంలోనూ,
నమ్మకంలోనూ, ఆరాధనలోనూ స్వేచ్ఛనూ

స్థితిగతుల్లోనూ, అవకాశాల్లోనూ,
సమానత్వాన్ని చేకూర్చడానికి,

అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను
సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి
1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో
తీర్మానం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న
ఈ రాజ్యాంగాన్ని మాకు మేము
సమర్పించుకుంటున్నాం.






డి.బి.ఆర్.సి. చేపట్టనున్న బాల్య వివాహాల నిరోధక ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎ.పి. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి **వాసిరెడ్డిపద్మ,** గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి **ప్రశాంతి** తదితరులు



డి.బి.ఆర్.సి. రూపొందించిన బాలల హక్కుల వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మెప్మా మిషన్ డైరక్టర్ **వి. విజయలక్ష్మి,** డి.బి.ఆర్.సి. ప్రతినిధులు **చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి, బి. రమణమూర్తి** తదితరులు

**DALIT BAHUJAN RESOURCE CENTRE**

D.No. 4-16-25/6, Bandlamudi Complex, 4th line, Bharatpet, Amaravathi Road, GUNTUR-522 002. Ph : 0863 - 2254271 e-mail : apdbrc@gmail.com